# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 15.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+8 Pages: 14+8 | సంపుటి (Volume): 13 || సంచిక (Issue): 190 || వెల (Price) రూ.6.50

తదియ

శుక్రవారం, సూర్యోదయం: 6-38, సూర్యాస్తమయం: 5-44. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 10-31 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ ఉదయం 8-10 వరకు, తదుపరి ఉత్తరాషాఢ మర్నాడు ఉదయం 6-24 వరకు. వర్జ్యం: పగలు 3-36 నుంచి సాయంత్రం 5-05 వరకు. రాహుకాలం: ఉదయం 10-47 నుంచి పగలు 12-10 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-51 నుంచి ఉదయం 9-36 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-33 నుంచి పగలు 1-17 వరకు. అమృతకాలం: రాత్రి 12-28 నుంచి రాత్రి 1-57 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


ట్రాన్స్‌కో-జెన్‌కో
## సీఎండీగా రిజ్వీ
డిప్యూటీ సీఎం ఓఎస్డీగా కృష్ణభాస్కర్
ఆమ్రపాలికి హెచ్ఎండీఏలో పోస్టింగ్
రాష్ట్రంలో 8 మంది ఐఏఎస్‌ల బదిలీ

› 2

దేశీయ సూచీలకు
## ఫెడ్ జోష్
దుమ్మురేపిన స్టాక్ మార్కెట్లు
ఆల్‌టైమ్ హైకి సూచీలు
ఒక్కరోజే 3.83లక్షల కోట్లు
ఎగిసిన మదుపరుల సంపద

› 12

• సభాపతి ప్రమాణస్వీకారం



రాష్ట్ర శాసనసభ కొత్త సభాపతిగా గడ్డం ప్రసాద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను అసెంబ్లీలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే కేటీఆర్ కలిసి గడ్డం ప్రసాద్‌ను తోడ్కొని వెళ్లి సభాపతి స్థానంలో కూర్చోబెట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన స్పీకర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

• ఆటోకార్మికులు గరం గరం



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచితబస్సు ప్రయాణ పథకంతో తమ ఉపాధి దెబ్బతింటున్నదంటూ ఆటో కార్మికులు ఆందోళనబాట పట్టారు. రోజురోజుకూ నిరసనల తీవ్రత పెరుగుతున్నది. ఫ్రీ బస్సుతో తమ బతుకులు ఆగమవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఆటో డ్రైవర్లకు జీవన భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గురువారం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఆటోలతో చేపట్టిన నిరసన ర్యాలీలో నినదిస్తున్న కార్మికులు.

# ఎయిర్‌పోర్ట్ మెట్రో రూట్ మార్పు

శంషాబాద్ వరకు న్యూ అలైన్‌మెంట్

## ఫలక్‌నుమా లేదా ఎల్బీనగర్ మీదుగా మార్గం



టీఎస్‌పీఎస్సీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ
ప్రజాభవన్‌లోనే సీఎం క్యాంపు కార్యాలయం
మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే తెలంగాణ): రాయదుర్గం మీదుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు నిర్మించతలపెట్టిన మెట్రోలైన్ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మార్చుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాయదుర్గానికి బదులుగా పాతబస్తీలోని ఫలక్‌నుమా లేదా ఎల్బీనగర్ నుంచి శంషాబాద్‌కు మెట్రో నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఎయిర్‌పోర్ట్‌కు మెట్రోరైల్ మార్గాన్ని మార్చాలని నిర్ణయించామని తెలిపారు. ఫలక్‌నుమా మీదుగా శంషాబాద్‌కు వెళ్తే దగ్గరి దారి అవుతుందని, నిర్మాణ ఖర్చు తగ్గుతుందని చెప్పారు. అలాగే టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ నియామకాలు, నోటిఫికేషన్ల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఇచ్చిన నోటిఫికేషన్లు, పరీక్షలు జరిగిన తీరు సహా అన్ని విషయాలపై విచారణ చేయిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర హైకోర్టులో › 4వ పేజీలో

## రాజేంద్రనగర్‌లో హైకోర్టు

100 ఎకరాల్లో నూతన సముదాయం › 4
జనవరిలో శంకుస్థాపనకు ఏర్పాట్లు: సీఎం



## కేసీఆర్ భద్రత కుదింపు

పదేండ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడికి కేవలం 'వై' క్యాటగిరీ భద్రత?
కేటీఆర్, హరీశ్, మాజీ మంత్రులకు 2+2
మాజీ ఎమ్మెల్యేల నుంచి గన్‌మెన్ వాపస్
భద్రత ముప్పులేదని పోలీసుశాఖ అంచనా

› 2

# మథుర మసీదుపై సర్వే

షాహీ ఈద్గాపై అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు

శ్రీకృష్ణ జన్మస్థలిలో మందిర్-మసీదు వివాదం
మసీదు కింద మందిరం ఉందంటున్న పిటిషనర్లు
పలు పిటిషన్లను కలిపి విచారించిన న్యాయస్థానం
తన పర్యవేక్షణలో అధ్యయనానికి హైకోర్టు ఓకే
అడ్వకేట్ కమిషనర్ నియామకానికి అనుమతి
సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్న మసీదు కమిటీ




ప్రయాగ్‌రాజ్, డిసెంబర్ 14: ఉత్తరప్రదేశ్‌లో శ్రీకృష్ణజన్మభూమి-షాహీఈద్గా మసీదు వివాదంపై అలహాబాద్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. జ్ఞానవాపీ మసీదు తరహాలోనే షాహీ ఈద్గా మసీదుపై కోర్టు పర్యవేక్షణలో సర్వే నిర్వహించేందుకు అనుమతి ఇచ్చింది. ఇందుకోసం అడ్వకేట్ కమిషనర్‌ను నియమించేందుకు అంగీకరించింది. ఉత్తరప్రదేశ్‌లోని మథురలో వందల ఏండ్ల కిందట హిందూ ఆలయాన్ని కూల్చివేసి షాహీ ఈద్గా మసీదును నిర్మించారని, దానిని తిరిగి హిందువులకు అప్పగించాలని భగవాన్ శ్రీకృష్ణ విరాజ్‌మాన్ మరో ఏడుగురు వ్యక్తులు › 7వ పేజీలో






# సాగర్ ఆయకట్టుకు క్రాప్ హాలిడే?

- సాగర్ నుంచి నీటి విడుదలపై చేతులెత్తేసిన నీటిపారుదల శాఖ
- యాసంగిలో ఒక్క ఎకరాకూ నీరివ్వలేమంటున్న అధికారులు
- గత యాసంగి కంటే ఈసారి రాష్ట్రంలో తగ్గనున్న సాగు విస్తీర్ణం
- వివిధ ప్రాజెక్టుల కింద 28.95 లక్షల ఎకరాలకే సాగునీరు
- ఎస్సారెస్పీ స్టేజ్-1, స్టేజ్-2 కింద 11.55 లక్షల ఎకరాలకు..



హైదరాబాద్, డిసెంబర్14 (నమస్తే తెలంగాణ): ఈ ఏడాది యాసంగి సీజన్‌లో నాగార్జునసాగర్ ఆయకట్టుకు చుక్క నీరు కూడా ఇవ్వడం సాధ్యం కాదని రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ తేల్చేసింది. దీంతో సాగర్ ఆయకట్టుకు క్రాప్‌హాలిడే తప్పదని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఈ యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద 28.95 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీటిని అందించాలని నిర్ణయించింది. ఇది గత యాసంగిలో నిర్దేశించిన లక్ష్యం 33.46 లక్షల ఎకరాల కంటే తక్కువ. ఈ మేరకు సాగునీటి పారుదల శాఖ రాష్ట్ర › 3వ పేజీలో



## 14 మంది ఎంపీల సస్పెన్షన్

పార్లమెంటులోకి దుండగుల చొరబాటుపై ఉభయ సభల్లో ప్రతిపక్షాల ఆందోళన › 7
కార్యకలాపాలను స్తంభింపజేసిన సభ్యులు
కేంద్ర హోంమంత్రి ప్రకటన చేయాలని పట్టు
లోక్‌సభ నుంచి 13 మంది సభ్యుల సస్పెన్షన్
రాజ్యసభలో డెరెక్ ఓబ్రియన్‌పైనా చర్య
పార్లమెంటు భద్రత నా బాధ్యత: స్పీకర్
ఇది చర్చించేంత విషయం కాదు: రాజ్‌నాథ్
పట్టు విడువని విపక్షాలు.. దిగిరాని సర్కారు
ప్రివిలేజ్ కమిటీకి ఓబ్రియన్ వ్యవహారం


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹72 | 100 | 177 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 122 | 201 |

Conditions Apply.
Issued in the interest of consumers


# 9 వేల కోట్ల ఆస్తి సురక్షితం

181 ఎకరాల భూమిని కాపాడిన కేసీఆర్ సర్కార్

శంషాబాద్ భూములు హెచ్ఎండీఏవే.. హైకోర్టు స్పష్టీకరణ
నకిలీ ఉత్తర్వులతో భూకబ్జాకు ఆక్రమణదారుల కుట్ర
భగ్నం చేసిన కేసీఆర్ ప్రభుత్వం.. పత్రాలు నకిలీవని వెల్లడి
రాష్ట్ర ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం
నవంబర్ 18న తీర్పు రిజర్వు.. గురువారం వెల్లడి › 4